

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 7 సెప్టెంబర్ 2024 పేజీలు 11


ప్రతిపాదిత అభివృద్ధి పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

**చందానగర్, ఖాజాగూడలో ఎమ్మెల్యే గాంధీ,అధికారులతో కలిసి పర్యటించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలిం గంపల్లిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. .బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డీసీ మోహన్ రెడ్డి కార్పొేంటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సంబంధిత అధికారులతో పర్యటించి చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ రోడ్డు వరకు, అదేవిధంగా ఖాజాగూడ ఐఐఐటి జంక్షన్ల అభివృద్ధి, లింగంపల్లి ఆర్ యు బి ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ

మిగతా 2లో

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, వెంకట్రావు నగర్ కమ్యూనిటీ హాల్లో వినాయక మట్టి ప్రతిమలను ప్రజలకు అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులను నీటిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని అన్నారు. దానివల్ల జలచారాలకే కాకుండా భవిష్యత్ తరాలకు ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామని తెలిపారు. అందువల్లనే మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## నగరంలో జలమండలి ఎండీ పర్యటన

- వరుసగా మూడో రోజు పలు ప్రాంతాల సందర్శన
- ఎంసీసీ ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని ఆదేశం
- వినాయక నవరాత్రులకు జలమండలి ప్రత్యేక ఏర్పాట్లు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు నాణ్యత అంశాలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పర్యటన వరుసగా మూడో రోజు కొనసాగింది. శుక్రవారం ఆయన ఓ అండ్ ఎం డివిజన్ 16 రాజేంద్రనగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.

మిగతా 2లో










ప్రతిపాదిత అభివృద్ధి పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** అధికారులు ప్రతిపాదిత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ముఖ్యమైన రోడ్డు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల అధికారుల మధ్య సమన్వ యంతో పని చేయాలనీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు. ఈ పనులు ద్వారా ప్రజల రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, లింగంపల్లి బ్రిడ్జి పనులకు శాశ్వత పరిష్కారం చూపుతామని ,రోడ్డు విస్తరణలో భాగంగా ఎలక్ట్రికల్ స్తంభాలు స్థాన భ్రంశం త్వరితగతిన చేపట్టాలని, ఎలక్ట్రికల్ అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్ నాయక్ ఈఈ రాజు, డీఈలు శిరీష, దుర్గ ప్రసాద్, స్రవంతి, ఏఈ సంతోష్ రెడ్డి , ఏ ఏం ఓ హెచ్ రవి కుమార్ , స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ్ జ్యుయలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన అక్కినేని నాగార్జున



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారత్‌లోని దిగ్గజ జ్యుయలరీ బ్రాండ్స్‌లో ఒకటైన కల్యాణ్ జ్యుయలర్స్ తాజాగా హైదరాబాద్‌లోని చార్మినార్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. సంస్థ బ్రాండ్ అంబాసిడర్ శ్రీ అక్కినేని నాగార్జున దీన్ని ప్రారంభించారు. తెలంగాణలో సంస్థకు ఇది 8వ షోరూమ్. ముహూరత్, ముద్ర, నిమాహ్ వంటి పలు హౌస్ బ్రాండ్‌లు ఇందులో లభిస్తాయి. ఈ సందర్భంగా కల్యాణ్ జ్యుయలర్స్‌కి చెందిన లైఫ్‌స్టయిల్ జ్యుయలరీ బ్రాండ్- క్యాండియర్ కూడా ఆవిష్కరించబడింది. వీటి ధర రూ. 10,000 నుంచి ప్రారంభమవుతుంది. "విశ్వసనీయత, పారదర్శకత విలువలకు కట్టుబడి ఉంటూ కస్టమర్లకు ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతి కల్పించేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం" అని కల్యాణ్ జ్యుయలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేశ్ కల్యాణరామన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆభరణాల కొనుగోలుపై కస్టమర్లు గరిష్ట ప్రయోజనాలు పొందేలా కల్యాణ్ జ్యుయలర్స్ పలు ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటించింది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర గ్రంధాలయ సంస్థ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంధర్భంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ ఆయన చిత్ర పట్టానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమం లో సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -%శ్రీశ్రీ% గ్రంధపాలకురాలు బి.ప్రతిభా రెడ్డి , సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -%శ్రీశ్రీ% గ్రం ధపాలకురాలు సీతా మహాలక్ష్మి ,హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ సెక్షన్ సిబ్బంది , సిటీ సెంట్రల్ లైబ్రరీ సిబ్బంది, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొనీ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నగరంలో జలమండలి ఎండీ పర్యటన



**మొదటిపేజీ తరువాయి...** మొదటగా చింతల్ మేట్ - రాజేంద్రనగర్ ప్రధాన రహదారి వద్ద జీహెచ్ఎంసీ నాలా ధ్వంసమైన ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సీవరేజీ చోకేజీ తొలగించే పనుల్ని పరిశీలించారు. అనంతరం గోల్డెన్ హైట్స్ రిజర్వాయర్ ను సందర్శించారు. రిజర్వాయర్ ఆవరణ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి ప్రైవేటు వ్యక్తులకు ప్రవేశం నిషేధించాలని ఆదేశించారు. ఇదే కాంపౌండ్ లో సెక్షన్ ఆఫీస్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న ప్రదేశంలో గార్డెనింగ్ పనులు చేపట్టాలని తెలిపారు. అలాగే క్లోరిన్ రూమ్ ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. క్లోరిన్ స్టాక్ స్థితిగతులు, ముగింపు దశకు రాగానే.. మొబైల్ కు అలెర్ట్ మెసేజ్ వచ్చేలా ఆటోమేషన్ ప్రక్రియకు సాధ్యాసాధ్యాల్ని పరిశీలించాలన్నారు. గోల్డెన్ హైట్స్ సెక్షన్ లో జనరేటర్ కొనుగోలు చేసి.. ఏళ్లు గడిచినా.. ఇప్పటికీ కనీసం విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. తక్షణమే కనెక్షన్ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఆ తర్వాత బుద్వేల్ రిజర్వాయర్ పరిసరాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. బుద్వేల్ లో గతంలో నిర్మించిన రిజర్వాయర్ లీకేజీ అవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన.. రిజర్వాయర్ కు రిపేర్ చేసి నీటి వృథా అరికట్టాలని ఆదేశించారు. అలాగే గంట గంటకూ వాటర్ లెవల్, క్లోరిన్ శాతం రిజిస్టర్ లో రికార్డు చేయడంతో పాటు.. ఆన్ లైన్ లో సైతం నమోదు చేయాలన్నారు. తద్వారా భవిష్యత్తులో అనాలసిస్ కోసం ఇది ఉపయోగపడుతుందన్నారు. బుద్వేల్ రిజర్వాయర్ లో సైతం కొత్త జనరేటర్ బిగించినా కనెక్షన్ ఇవ్వకుండా వినియోగంలోకి తేవడానికి అలసత్వం ప్రదర్శించిన అధికారుల తీరును చూసి విస్మయం చెందారు. వెంటనే జనరేటర్ కు రిపేర్లు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

అక్కడి నుంచి హైదర్ నగర్ సెక్షన్ ఆఫీసును ఎండీ అశోక్ రెడ్డి తనిఖీ చేసి.. ఎంసీసీలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులపై ఆరా తీశారు. రోడ్డుపై సీవరేజీ ఓవర్ ఫ్లోకు సంబంధించిన ఫిర్యాదు సాయంత్రం సమయంలో వస్తే.. దాన్ని మరుసటి రోజు పూర్తి చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని.. ఆలస్యానికి గల కారణాన్ని గురించి అధికారుల్ని నిలదీశారు. సీవరేజి ఓవర్ ఫ్లో విషయంలో సమయంతో సంబంధం లేకుండా.. ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

బడ్జెట్ కేటాయించి ఇప్పటికీ మొదలు పెట్టని పనుల వివరాలు తెలుసుకుని, ఆలస్యానికి గల కారణాల్ని నివేదించాలని ఆదేశించారు.

అదే ఆవరణలో ఉన్న ఉపయోగంలో లేని పురాతన 22 ఎంఎల్డీల సామర్థ్యం గల నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఆ నీటి శుద్ధి కేంద్ర పునర్వినియోగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అది వినియోగంలోకి వస్తే.. ఈ ప్రాంతంలో నేరుగా గండిపేట నుంచి వచ్చే నీటిని శుద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు సరఫరా చేయవచ్చన్నారు. దీని వల్ల వేరే ప్రాంతాల్లో నీటి సరఫరాలో ఒత్తిడి తగ్గుతుందన్నారు. అలాగే వేసవిలో శివారు మున్సిపాలిటీల్లో ట్యాంకర్ బుకింగ్ ఇక్కడి నుంచి సరఫరా చేసే అవకాశం ఉంటుందన్నారు.

చివరగా ఉప్పర్ పల్లిలోని యాదవరెడ్డి నగర్ లో నీటి సరఫరా సమయంలో వినియోగదారులతో మాట్లాడి క్వాలిటీ, సప్లై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విలువైన నీటిని.. తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని సూచించారు. జలమండలి కిలో లీటర్ నీటిని సరఫరా చేయడానికి రూ. 50 ఖర్చు చేస్తోందని.. అలాంటి నీటిని వృథా చేయకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో ఇంటికి రెండు నల్లాలను ఉండటం చూసి ఎండీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్ని ఇళ్లకు రెండు కనెక్షన్లు ఉన్నాయో సర్వే చేసి.. ఏవైనా అక్రమ నల్లా కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ -2 స్వామి, జీఎం సాయిలక్ష్మి, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు

వినాయక నవరాత్రుల ఏర్పాట్లపై సమీక్ష:

రేపటి నుంచి వినాయక ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంచినీటి సరఫరా, సీవరేజి నిర్వహణపైన ప్రత్యేక దృష్టి సారించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఎండీ మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో సీవరేజి ముందస్తు నిర్వహణ చర్యలు పూర్తి చేయాలని సూచించారు. నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేసిన తరుణంలో ఎక్కడా సీవరేజి ఓవర్ఫ్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎదైనా సీవరేజి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేందుకు ఎయిర్టెక్ మిషన్లు రెండు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే, ధ్వంసమైన మ్యాన్హోళ్లను, మూత లేని మ్యాన్హోళ్లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఎక్కడా పైప్లైన్ లీకేజీలు లేకకుండా చూడాలని సూచించారు. జీహెచ్ఎంసీ, పోలీసు, వినాయక మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.

వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రతిసారి లాగానే ఈసారి కూడా ఉచితంగా తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నవరాత్రుల్లో 3, 5, 7, 9వ రోజుల్లో కూడా నిమజ్జనాలు జరిగే కొలనుల వద్ద తాగునీటిని అందిస్తామని వివరించారు. తాగునీటి శిబిరాలను ఏర్పాటుచేసి తాగునీరు అందజేయనున్నట్లు చెప్పారు. నగరంలో 11వ రోజున నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో వాటర్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక



హైదరాబాద్,మేజర్ న్యూస్:సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి,గుండెల రాయుడు కు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు,జి. భాను ప్రసాద్,ఎండి మున్నా,రింగు ధీరజ్, కొమ్ము రాజు,పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు.

## శరణ్ కెమికల్‌ని సందర్శించిన గీతం విద్యార్థులు




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు హైదరాబాద్ లోని ఒక బహుళజాతి ఫార్మాస్యూటికల్ కంపెనీ శరణ్ కెమికల్ టెక్నాలజీలో పరిశోధన- అభివృద్ధి (ఆర్ అండ్ డీ),అనలిటికల్ రీసెర్స్ అండ్ డెవలప్మెంట్ (ఏఆర్ అండ్ డీ) సౌకర్యాలను సందర్శించారు.పరిశ్రమల గురించి, ఔషధ కార్యకలాపాలపై లోతైన అవగాహనను ఏర్పరచడానికి గీతం ఈ పర్యటనను ఏర్పాటు చేసింది.సందర్శన సమయంలో విద్యార్థులు శరణ్ కెమికల్ టెక్నాలజీలోని పరిశ్రమ నిపుణులతో సంభాషించారు. వివిధ ల్యాబ్ లు, ఉత్పత్తి యూనిట్లు, నాణ్యత నియంత్రణ విధానాలు, పరిశోధన-అభివృద్ధి కార్యకలాపాల పనితీరుతో సహా ఔషధ పరిశ్రమ ఒక అవగాహనకు వచ్చారు. తమకున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకుంటూ పరిశ్రమ పనితీరును బేరీజు వేసుకున్నారు. ఇటువంటి విద్యా సంబంధ పర్యటనలు తనుకు ఎంతో ఉపకరిస్తున్నాయని. విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పారిశ్రామిక సందర్శనను ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ గూడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ సమన్వయం చేశారు.దీనికి విద్యార్థులకు మంచి అనుభవాన్ని అందిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



## ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు అందించాలి - సెప్టెంబర్ 08 అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్:, స్తుత కాలంలో ఫిజియోథెరపీ మానవ మనుగడకి ఎంతో గాను ఉపయోగ పడుతుంది 50 నుండి 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిలో ఎముకల అరుగుదల వల్ల మెడ నొప్పులు, నడుము నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు తరచుగా వస్తుంటాయి దీనివల్ల రోజువారి పనులు చేసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది మరియు నొప్పితో చాలా బాధపడుతుంటారు. ఇలాంటి నొప్పులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఫిజియోథెరపిస్ట్ చేసే వ్యాయామాలు చాలా బాగా ఉపశమనం కలిగిస్తుంది అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో జరిగే గాయాల వల్ల నరాలు, ఎముకలు విరిగిపోవడంతో తదుపరి చికిత్సగా ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది మరియు వెన్ను ఎముక గాయాల వల్ల పక్షవాతంతో కాళ్ళు, చేతులు పడిపోవడం వల్ల సరిగ్గా నడవలేని స్థితిలో ఉంటారు అటువంటి వారికి ఫిజియోథెరపిస్టు చేసే చికిత్స వల్ల నయం అవుతున్నారు.ముఖ్యంగా పుట్టిన పిల్లల్లో కొంతమందికి జన్యుపరమైన మరియు మరికొంతమందికి ప్రకృతి సిద్ధమైన, వెన్నుముక గాయాలు, అకాల పుట్టుకలతో తక్కువ బరువుతో పిల్లలు జన్మించడం వల్ల పిల్లల ఎదుగుదలలో ఆలస్యం జరుగుతుంది అటువంటి వాటిలో కొన్ని పాక్షిక పక్షవాతం, డౌన్ సిండ్రం, మైక్రోసెఫాలీ, మరియు ఆర్టిజం, గుండె సమస్యలు, శ్వాస సమస్యలు, మూర్ఛారోగం వంటి కొన్ని మెదడు సంబంధమైన వ్యాధులతో కండరాల బలహీనత వల్ల పిల్లలలో సరైనటువంటి ఎదుగుదల లేకపోవడం మరియు సరిగ్గా నడవలేకపోవడం, భాషను వ్యక్తం చేయలేకపోవడం లేదా అర్థం చేసుకోలేకపోవడం మరియు ప్రవర్తనను కోల్పోతున్నారు ఇటువంటి లక్షణాలు గల పిల్లలకి ఫిజియోథెరపీ ఎంతో గాను ఉపయోగపడుతుంది ఫిజియోథెరపిస్ట్ చేసే మానసికంగా మరియు భౌతికంగా వ్యాయామాలు కండరాలకు బలాన్ని సమకూర్చుకోవచ్చు. వాటితోపాటు ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీ స్పీచ్ థెరపీ చేయించడం వల్ల పిల్లల రోజువారి కార్యకలాపాలను స్వతహాగా చేసుకోవడానికి అవకాశం ఉంది. పిల్లల ఎదుగుదలలో అభివృద్ధి పరచడానికి డాక్టర్. తరిగొప్పుల రాజు ( ఫిజియోథెరపిస్ట్ ) ఆధ్వర్యంలో గ్లోబల్ చైల్డ్ డెవలప్మెంట్ సంస్థ ఎస్సార్ నగర్ లో ఈ చికిత్సను అందజేస్తున్నారు.

ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఫిజియోథెరపీ కోర్సు ప్రభుత్వ కాలేజీలో లేకపోవడం చాలా దురదృష్టకరం , ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వానికి డాక్టర్. తరిగొప్పుల రాజు ( ఫిజియోథెరపిస్ట్) విజ్ఞప్తి చేశారు.

## జన్యుపరమైన సమస్యలకు సాంకేతికతతో పరిష్కారం : డాక్టర్ జీవీ ప్రసాద్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పాత్‌కేర్ సంస్థ అధినేత ప్రముఖ డాక్టర్ జీవీ ప్రసాద్ అన్నారు. గతంలో సాంకేతిక పద్ధతులు అందుబాటులో లేక జన్యుపరమైన సమస్యలతో చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని కానీ ప్రస్తుత టెక్నాలజీతో గర్భస్థ శిశువులో ఉండే జన్యుపరమైన లోపాలను కూడా గుర్తించే అవకాశం లభించిందని అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాత్‌కేర్ సంస్థ నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన పాత్‌కేర్ లైఫ్‌సైన్సెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యుపరమైన సమస్యలకు అడ్వాన్స్‌డ్ పద్ధతుల ద్వారా గుర్తించడంతో పాటు వారికి అందించబోయే వైద్యం గురించి కౌన్సెలింగ్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గతంలో ఎంతో మంది శిశువులు జన్యుపరమైన సమ్యలతో జన్మించి చనిపోయేవారని కానీ నేడు తల్లిగర్భంలో ఉన్నప్పుడు ఆ సమస్యను గుర్తించి తగిన వైద్యం అందించే విధంగా అవకాశాలు పుష్కలంగా వచ్చాయని అన్నారు. కొన్ని వ్యాదుల్లో వేలల్లో ఒకరికి వస్తే, కొన్ని వ్యాధులు లక్షల్లో ఒకరికి




జన్యుపరంగా వస్తాయని అన్నారు. తమ సంస్థ తెలంగాణ వ్యాప్తంగా 56 ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన నగరంలో రెండు ల్యాబ్‌లు సేవలందిస్తున్నాయని తెలిపారు. తల్లీబిడ్డల స్క్రీనింగ్ తర్వాత సీజనల్‌గా వ్యాపించే వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లుక సంబంధించి వైరల్, సంబంధిత పరీక్షలు సైతం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి. నందినీ ప్రసాద్, అనిల్ సుంకర, డాక్టర్ రక్షిత్, డాక్టర్ పునీత్, డాక్టర్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన భాస్కర్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి పూజించాలని ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ మెట్టు భాస్కర్ రెడ్డి శుక్రవారం మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది. మట్టి గణపతి విగ్రహాలను తీసుకొని వచ్చే ప్రతి ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో మనం కూడా భాగ్యస్వామ్యం కావాలని మెట్టు భాస్కర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కార్తీక్ గౌడ్, శివ, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్‌ల జాప్యంపై హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆగ్రహం, జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్‌లోని చిలకలగూడా ధోభి ఘాట్‌లో ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయలతో తలపెట్టిన డబుల్ బెడ్ రూం డిగ్నిటీ హౌసింగ్ కాలనీ తేది 22-10-2015 న శంకుస్థాపన చేసి తేది 08-07-2021న 204 ప్లాట్లు మరియు వ్యాపారం కోసం షట్టర్‌లు నిర్మాణం పూర్తయి భారీ ఖర్చుతో ప్రారంభోత్సవం చేపట్టి మూడేళ్ళయినా నిరుపయోగంగా లబ్దిదారులకు నేటికీ కూడా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది ఏ.ఎస్. భాస్కర్ గిరి చీఫ్ జస్టిస్ కి ఇచ్చిన ఫిర్యాదు ఓసిజె నెం.1734/2024పై స్పందిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని లీగల్ సర్వీస్ ద్వారా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. 2021లో నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం అయినప్పటికీ ఇంకా లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్‌కాలనీ ప్లాట్లు మంజూరు చేయకపోవడం పట్ల స్థానిక ఎంఎల్ఏపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏ.ఎస్. భాస్కర్‌గిరి డబుల్ బెడ్ రూమ్‌లను ఇదిగో ఇస్తున్నాం అంటూ స్థానిక ఎమ్మెల్యే టి. పద్మారావు మూడుసార్లు గెలిచినప్పటికీ ధోబి ఘాట్‌ను పట్టించుకోవడం లేదని భాస్కర్ గిరి ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. రజకులకై నిర్మించిన ప్లాట్లను బీఆర్ఎస్ నాయకులకు మరియు ఇతరులకు ఇవ్వడానికే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాలనీలో మీకు ప్లాట్లు ఇప్పిస్తామంటూ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు కూడా రిజిస్టర్ అయినప్పటికీ డబ్బులు మాత్రం రాలేదని బాధితులు ఆందోళన చెందుతున్నారని భాస్కర్‌గిరి అన్నారు.

## మట్టి గణపతులను భక్తితో పూజిద్దాం

**- జిహెచ్ఎంసి మట్టి గణపతుల పంపిణీ -కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి అందజేసిన మట్టి గణపతులను హిమాయత్ నగర్ డివిజన్లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతిని ప్రజలు భక్తితో పూజించాలని కోరారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించడం వలన చెరువులు, కుంటలలో నీరు కలుషితం జరగదని తద్వారా ప్రకృతిలో వికృతి కి అవకాశం ఉండదని చెప్పారు. ఈ వినాయక పర్వదినాన్ని పిల్లలు, పెద్దలు మట్టి గణపతులతో గొప్పగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు శివ ముదిరాజ్, భూషణ్ రావు, ఆనంద్, శ్రీనివాస్, జానకిరామ్ ,నవీన్, సందీప్, శేఖర్ ,వెంకటేష్, మహేష్ ,బజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా పిసిసి అధ్యక్షులుగా మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసే అధిష్టానం మన్ననలు పొందారన్నారు. పార్టీ కోసం అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ ఎంతో కృషి చేశారని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మహేష్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేకూరుతుందని తెలిపారు.

## గణపతి పూజ చాలా ముఖ్యం

**- యువత సృవాలు అభినందనీయం - మట్టిగణపతిని అందుకున్న ప్రముఖ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ విశ్వం లో గణపతి పూజ చాలా ముఖ్యమని ప్రముఖ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్ పేర్కొన్నారు. శ్రీకృష్ణ నగర్ శ్రీవాసవి యువజన సంఘం మట్టి గణపతిని ప్రముఖ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కి అందించారు. మట్టి గణపతి విగ్రహం ను చూసి ఎంతో పారవశ్యం అయ్యి ఈ విగ్రహం కే పూజ చేస్తా అన్నారు. గత 15 ఏళ్లగా మట్టి గణపతులను ప్రతిష్టించాలని, ఇంట్లో మట్టి గణపతికి పూజ చెయ్యాలని చేస్తున్న ప్రచారం సభంచిన విషయాలు పుట్టా రామకృష్ణ హీరో నిఖిల్ కి వివరించారు. ప్రతి ఒక్కరూ గణపతి పూజ చెయ్యాలని, గణపతి అందరినీ సర్వాద రక్షిస్తారని చెప్పి, యువతను అభినందించారు. గణపతి నవరాత్రులు అంటే యువతే ముందుంటారని, నిష్టతో నవరాత్రులు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయన్నారు. యువత చేస్తున్న సేవల పట్ల అభినందించారు

## మట్టిగణపతి మహాగణపతి

### మట్టి ఘనాథుల ప్రచారం అభినందనీయం

**- ఫిల్మ్ యాక్టర్ తనికెళ్ల భరణి**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మట్టిగణపతి మహాగణపతి అని ఫిల్మ్ యాక్టర్ తనికెళ్ల భరణి అన్నారు. వాసవి సంఘం మట్టి గణపతిని అందుకొని ఏటా మట్టి గణపతి కే ల్పూజా చేస్తాం అన్నారు. ఇది చాలా శుభసంకల్పం అని అన్నారు. ఈ సందర్భంగా కాశీ నుంచి తీసుకువచ్చిన రుద్రాక్ష మాల వేసి యువత ను ఆశీర్వదించారు. కార్యక్రమం లో పుట్టా రామకృష్ణ, ప్రసాద్ బాబు, సూర్య రావు, బుజ్జి, నవీన్, మహేష్, సూర్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గణేష్ చతుర్థిని పురస్కరించుకుని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి నగర ప్రజలందరికీ గణేష్ చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వినాయకుడి కృపతో అందరికీ అన్ని విధాల మంచి జరగాలని, ప్రతి పనిలో విజయం కలగాలని కోరారు. విగ్నేశ్వరుడు అన్ని విఘ్నా లను తొలగించి అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆమె కోరారు.అందరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించి నగర పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.

### మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::ఐఎస్ సదన్ డివిజన్ లోని వార్డ్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి జిహెచ్ఎంసి డిసి శైలజ తో కలిసి మట్టి వినాయకులను స్థానిక ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను తీసుకొని వచ్చి ప్రతి ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో మనం కూడా భాగ్యస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు సిఎస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిన్నారెడ్డి, రమణ, అమరేష్ కే ఆర్ సి రెడ్డి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి జంట సర్కిళ్ల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించిన కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ్ఎంసి గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల దృష్ట్యా వెళ్ళినపుడు కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురావడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రెండు జంట సర్కిళ్ల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. శ్రీశైలం గౌడ్ విచ్చేసిన సమయంలో ఉదయం 11:00 గం.లు అయినప్పటికీ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గాజులరామారం డిసి మల్లారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అదే విధంగా కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రెండు జంట సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ ఉండడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు నా దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పక్కన పెట్టేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజల కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తే, ఇక్కడి అధికారులు మాత్రం నిద్రపోతున్నారని, మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు ఇంకా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారన్నారు. మున్సిపల్ కార్యాలయమే చెత్త కుప్పగా మారిందని, తమ ఇల్లు చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాయకులు బుచ్చిరెడ్డి, ఇందిరా, మల్లం శ్రీనివాస్ గౌడ్, యాం సాగర్, గూడ రామకృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను వాడండి..

**-మల్కాజిగిరి డిసిపి పద్మజ**



కాప్రా,మేజర్ న్యూస్..పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని మల్కాజిగిరి డిసిపి పద్మజ పేర్కొన్నారు.వినాయక ఉత్సవాలను పురస్కరించుకోని కాప్రా మాజీ కార్పోరేటర్,లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కోత్త రామారావు అధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల పంపిణి కార్యక్రమంలో పాల్గోన్నారు. ఆనంతరం తిరుపతి లడ్డు ప్రసాదాన్ని డిసిపి పద్మజా కు కోత్త రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి.,బిజేఆర్ కాలనీ అధ్యక్షులు రహీమ్,కాలనీ వాసులు లచ్చిరెడ్డి,రాజశేఖర్ రెడ్డి లు పాల్గోన్నారు.

## ప్రకృతి హితమే పండగల పరమార్థం : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రకృతి హితమే పండగల పరమార్థమని, ఆయా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడటంతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరచిపోవద్దని, వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆలోచనతో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శి అని, విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో నిర్ణయమౌతుందని పలువురు వక్తలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని, ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. ఈ మేరకు హిందీ ప్రచార సభ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఈస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది జె. వెంకటరామ్ నరసింహా రెడ్డి, విశిష్ట అతిథులుగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షురాలు విభాభారతి, జోనల్ చైర్మన్ అనంత కృష్ణా, హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, సంచాలక సమితి సభ్యులు విజయా వాగ్మేడే,తెలంగాణ హిందీ ప్రచారసభ అధ్యక్షుడు కె.రామచందర్, సెక్రటరీ ఏ.కే.రాజు, కన్వీనర్ శృతికాంత్ భారతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... డాక్టర్, లాయర్, పోలీస్, ఇంజనీర్ ఇలా అందరిని తయారు చేసే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే మాత్రమే ఉంటుందన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ముఫిదుల్ ఆలమ్ బాలికా విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు మాధురి, అల్క, నందా, శ్రద్ధ, సీతా పద్మిని, పర్వీస్, ముబీనా, రజనీ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆఫీసు సెక్రటరీ వెంకటేశ్,రిజిస్ట్రార్ నామ్ దేవ్ వాగ్మేడె, శివలింగం, మాయా పాండే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో నిర్మించిన సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కోత్త రామారావు,డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,కాలనీ వాసులు పాల్గోన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**మేడ్చల్ అర్బన్ జిల్లా సెక్రెటరీ పులిగోల శ్రీనివాస్ యాదవ్**



అల్లాపూర్, మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలో శ్రీ వివేకానంద నగర్ శ్రీ కనకదుర్గమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మేడ్చల్ అర్బన్ జిల్లా సెక్రెటరీ పులిగోల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ ఆలయ అర్చకులు శరత్, గంగాధర్, కొరపక శ్రీనివాస్, గోపి, రవి, అలాగే భక్తులు రజిత, లక్ష్మీ, అనురాధ, లక్ష్మి, ధనలక్ష్మి మరియు ఇతర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహాలు స్వీకరించడం జరిగింది.

## మహంకాళి దేవాలయం వెనుక బాగాన ఉన్న మూత్ర శాలను తొలగించండి : టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ



సికింద్రాబాద్ మేజన్ న్యూస్ : శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని టి పి సి సి కార్యదర్శి కోట నీలిమ అమ్మవారిని వేడుకున్నారు. దేవాలయం వెనుక బాగానే ఉన్నా మూత్రశాల వల్ల భక్తులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే మూత్రశాలను తొలగించాలని అధికారులను కోరారు. చుట్టుపక్క ప్రాంతాల్లో మూత్రశాలలో ఎక్కడున్నాయో అని ఆరా తీశారు. వెంటనే మహంకాళి దేవాలయం వెనుక ఉన్న మూత్రశాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు చుట్టుపక్కల ఉన్న మూత్రశాలలో లేవని తెలియడంతో ఆర్డినట్టుగా మూత్రశాలను ఏర్పాటు చేయాలని ఇక్కడి నుండి మాత్రం మూత్రశాలం తొలగించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆమె కోరారు. అలాగే బస్తీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని వాటి అరికట్టాలని, ఇటువంటి మూత్రశాలను తొలగించాలని అధికారులను కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడిన ఘరానా నిందితుల అరెస్టు....

**43.8లక్షల నగదు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఘరానా దొంగలను టాస్క్‌ఫోర్స్,గుడిమల్కాపూర్ పోలీసులు పట్టుకుని,వారినుంచి రూ.43.80లక్షల నగదు,మూడు ఐ ఫోన్లు, 15 ప్రో మొబైల్ ఫోన్లు,ఏయిర్ పిస్టోల్,యాక్టివా బైక్‌అన్ని కల్సి రూ.48.30లక్షల విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. గురువారం బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయంలోని ఐదవ అంతస్తులోగల కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. సర్దార్ హార్‌ప్రిత్ సింగ్ రిషీ (22),సర్దార్ మన్‌ప్రీత్‌సింగ్ (25),సర్దార్ గుర్‌జీత్ సింగ్ (21),మహ్మద్ ఘుప్రాణ ఇలాహి (20),శ్రావణ్ దేశెట్టి (19)లుకల్సి ఓ గ్యాంగ్ ఏర్పడి,దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత నెల 30వ తేదిన ఈ ముఠాకల్సి చోరీ చేసేందుకు ఒ పథకాన్ని రచించారు. అందులో భాగంగా బాధితుడు కిషన్‌బాగ్ పిల్లర్ నెం.28వద్ద పాన్ షాప్‌వద్ద పాన్ తీసుకునేందుకు క్యాష్ బ్యాగ్ చేతపట్టుకుని వాహనంవద్ద నిలిచి ఉండగా, రెప్పపాటులో హోండా వాహనంమీద ఇద్దరు వ్యక్తులువచ్చి,క్యాస్ బ్యాగ్‌ను లాక్కొని అతి వేగంగా పరార య్యారని,బాధితుడి ఫిర్యాదు మేరకు సి.సి.టి.వి.ఫుటేజీలను పరిశీలించిన తర్వాత గుడిమల్కాపూర్ పోలీసుల సహకారంతో ఘరానా ఐదుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.48.30లక్షల విలువైన నగదు,ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్ర మోహన్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు, ఎస్.ఐ.లు అజీత్ సింగ్,ఆర్. శరత్ చంద్ర,ఎస్. సాయి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వినాయకచవితి పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని కోరారు. కొన్ని సంవత్సారాలుగా మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల సంతోషంగా ఉంది అని అన్నారు. మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. అదేవిధంగా చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ ,సైదేశ్వర్, విద్యాసాగర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు అమ్మి కన్నీళ్లు పెట్టిస్తున్న టాటా నిక్సన్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి

- టాటా కార్ల కంపెనీ పై డిసీఐసీ ఫోరం ఆగ్రహం
- డిసీఐసీ సమన్లకు ముఖం చాటేసిన సంస్థ
- వినియోగదారుని పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా నిర్ధారణ
- టాటా పై చర్యలకు కేంద్రానికి సిఫారసు
- ఫోరం సమన్లకు స్పందించని టాటా
- లైసెన్సు రద్దు చేయాలి నెక్స్ అండ్ ఇవి వాహన అమ్మకాలను ఆపాలి
- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లక్షల రూపాయలు వెచ్చించి టాటా నిక్సన్( లార్డ్ రేంజ్) ఎలక్ట్రిక్ కారుకొని, గత తొమ్మిది నెలలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని యజమాని రంగా పవన్ తెలిపారు. ఈ సమస్యలను కంపెనీ, డీలర్ కు తెలిపిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ,ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన మాట్లాడారు. గత నవంబర్లో కర్మాన్ ఘాట్ షోరూమ్ లో డీలర్ రాజు ద్వారా టాటా నిక్సన్ ఎలక్ట్రిక్ కారు కొన్నానని తెలిపారు. ఆనాటి నుంచి కారులో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. డీలర్ కు విషయం చెబితే ఈవి కొత్త టెక్నాలజీ అని, అన్ని సెట్ అవుతాయని చెప్పుకుంటూ వచ్చారన్నారు. ఈ తొమ్మిది నెలల్లో దాదాపు 20 మార్లు సర్వీస్ కోసం వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ లెక్క ప్రకారం 15,500 కిలోమీటర్లు కాని ,12 నెలల వ్యవధిలో కానీ కేవలం మూడు సర్వీసులు మాత్రమే జరగాలి ,కానీ అంతకుమించి జరపాల్సి వచ్చిందని తెలిపారు. జూన్ లో 60 కిలోమీటర్ల వేగంతో వెళుతుండగా నడిరోడ్డుపై బ్రేక్ ఫెయిల్ అయిందని గుర్తు చేశారు. డిసెంబర్ లో దేవుని దర్శనం కోసం ప్రకాశం జిల్లా వెళుతుండగా బ్రేక్ ఫెయిల్ తో యాక్సిడెంట్ కు గురైందని తెలిపారు .దీంతో తమ కుటుంబం మొత్తం దాదాపు 8 గంటలు జడ్చర్ల సమీపంలో నడిరోడ్డుపై ఉండాల్సిన దీనస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సరిపడా పార్ట్స్ లేవంటూ 45 రోజులు కారును తమ సర్వీస్ సెంటర్ లో ఉంచుకొని తమను మనోవేదనకు గురి చేశారని వెల్లడించారు. జరుగుతున్న నిర్లక్ష్యంపై మెయిల్ ద్వారా కంపెనీకి తెలుపుతుంటే తమ మెయిల్ ను బ్లాక్ లో పెట్టారని వాపోయారు. ఈ నిర్లక్ష్యంపై తాము ఏప్రిల్ నెలలో హైదరాబాదు జిల్లా డి సి ఐ సి (డిస్టిక్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్) ను సంప్రదిస్తే , వారికి తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకు తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. కనుక కంపెనీ వినియోగదారుల పట్ల జరుపుతున్న మోసంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పర్యావరణ హితం కోసం ఎలక్ట్రానిక్ వాహనం కొంటే, టాటా కంపెనీ తీరని మోసానికి పాల్పడటం తగదని చెప్పారు. కంపెనీ ఇలానే ప్రవర్తిస్తే భవిష్యత్తులో యువత ఎలక్ట్రానిక్ వాహనాలు కొనాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇది పర్యావరణానికి ముప్పును తలపెట్టే అవకాశం ఉన్నందున ఎలక్ట్రిక్ వాహనాలపై నమ్మకం కలగాలంటే టాటా కంపెనీ నిజాయితీగా వ్యవహరించాలని ఈపీడీసీ అధ్యక్షులు రంగయ్య స్పష్టం చేశారు. టాటా కంపెనీ మోసాలపై కేంద్రం దృష్టి సారించి కంపెనీ లైసెన్సు రద్దు చేసి, నెక్సన్ ఈ వెర్షన్ కార్లను కంపెనీ తిరిగి వెనక్కి తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలక్ట్రానిక్ కారు కొని మోసపోయిన బాధితునికి టాటా కంపెనీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిషన్లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా బస్తీ నాయకులతో కలిసి మట్టి వినాయకులను మాధవరం రోజా దేవి రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ వినాయక చవితి అంటే ప్రకృతితో మమేకమయ్యే పండుగ అని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని కోరారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణ కాలుష్య నివారణకు దోహద పడుతుంది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, యాదయ్య, , ఆంజనేయులు, సతీష్, బాబు, రాము, విజయలక్ష్మి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ,, భారతమ్మ,, అనిత, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10న చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం తొలిసారి కూచిపూడి నృత్య రూపకంలో వేదిక పైకి రానున్నది! తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు రవీంద్రభారతిలో ప్రముఖ నాట్య గురువు, కళాతపస్వి, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ డా. అలేఖ్య పుంజాల బృందం ప్రదర్శించనున్నారు. ఆధునిక సామాజిక పరిణామానికి, భూపోరాటానికి నాంది పలికిన మహిళ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని, ఐలమ్మ పాత్రను తానే పోషిస్తున్నట్లు డా. అలేఖ్య పుంజాల తెలిపారు. ఇవాళ అకాల మృతి చెందిన సినీ గేయ రచయిత డా. వడ్డేపల్లి కృష్ణ ఈ నృత్య రూపకాన్ని రచించగా వి. బి.ఎస్.మురళి బృందం సంగీతం అందించారు. తన ఆలోచన అని, తానే నృత్య దర్శకత్వం అందించి ప్రధాన ఐలమ్మ పాత్రను పోషించనున్నట్లు డా. అలేఖ్య పుంజాల చెప్పారు. ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ జయంతి ప్రతియేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని ఆమె వివరించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రదర్శించే ఈ నృత్య రూపకాన్ని తిలకించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక తాము సమర్పిస్తున్న తొలి ప్రదర్శన అని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన వీర నారీమణి చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తొలిసారిగా శాస్త్రీయ సాంప్రదాయ కూచిపూడి నృత్య రూపంలో ప్రదర్శిస్తున్నట్లు అలేఖ్య పుంజాల వివరించారు. పెద్ద ఎత్తున కళాప్రియులు హాజరై చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తిలకించి నివాళులు అర్పించాలని, ఉచిత ప్రవేశం అని అలేఖ్య పుంజాల ఆహుతులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## మణికొండ కొ ఐపిఎల్ శ్రీచైతన్యలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





హైదరాబాద్, మేజర్న్యూస్: మణికొండ కొ ఐపిఎల్ శ్రీచైతన్య పాఠశాలలో టీచర్స్ డే, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యా వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో జరిగిన వేడకలను ప్రిన్సిపాల్ తేజస్విని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థి అభ్యున్నతికై నిరంతరం శ్రమిస్తూ త్యాగ గుణానికి నిదర్శనంగా నిలుస్తారని, అటువంటి గురువును గౌరవించి వారి నుంచి జ్ఞానాన్ని పొంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా సమాజంలో నిలవాలని ఆకాంక్షించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈసందర్భంగా అధ్యాపకుల ఘనతను కొనియాడారు. ఈకార్యక్రమంలో జోనల్ డీన్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ తేజస్విని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్లో నిమ్మజనానికి నీటి కోలన్ లు ఏర్పాటు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు అపార్ట్మెంట్లు ఇతరులు ఏర్పాటు చేస్తున్న వినాయకులను ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతారని గమనించి డివిజన్ పరిధిలోని హుడా భారతి కాలనీలో వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం చేసేవారు నీటి కోలాన్ ను వినియోగించుకోవాలని కోరారు. 6 అడుగుల వరకు వినాయకుల నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజిద్దామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. జిహెచ్ఎంసి ద్వారా పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులను కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు. దానివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . నవరాత్రులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్ వార్డు కార్యాలయంలో సుమారు 12 వందల మట్టి వినాయకులను శుక్రవారం పంపిణీ చేసినట్లు ధర్పల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,సుధీర్ రెడ్డి, కరుణ్ కుమార్, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సాఖ సమర్పించిన టీపీసీసీ కార్యదర్శి డా. కోట నీలిమ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్: శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని టి పి సి సి కార్యదర్శి కోట నీలిమ అమ్మవారిని వేడుకున్నారు. శుక్రవారం మహంకాళి దేవాలయం సాఖ అమ్మవారికి సమర్పించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు



మట్టి వినాయకుడిని కొనుగోలు చేయాలని ఆమె కోరారు. కొత్త ఎల్లయ్య హైస్కూల్లో ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి వినా యకుని కొనుగోలు చేసి పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని టి పి సి సి కార్యదర్శి కోట నీలిమ తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి వారోత్సవాలు

వాసవి వనిత ప్రశాంత్‌నగర్ వారిచే బ్లడ్ డొనేషన్, ప్రముఖుల సత్కారాలు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఫౌండర్ కె.సి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ వనిత ప్రశాంత్‌నగర్ వారి ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వి. కేర్ డయాగ్నస్టిక్ వారి సౌజన్యంతో రక్త దార శిబిరం, టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం, సంఘ సేవకులు, పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించినట్లు వాసవి వనితా క్లబ్ ప్రశాంత్‌నగర్ అధ్యక్షురాలు సత్య శ్రీ తెలిపారు. సమాజ హితం కోరుతు వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను రాబోయే రోజుల్లో మరింత విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌నగర్ వనితా క్లబ్ కార్యదర్శి రుద్రంగి విజయ, కోశాధికారి మంచి సవిత, జోన్ చైర్ పర్సన్ లక్ష్మి ఆనంద్, శివ నీరజ, మర్యాల చంద్రమౌళిగుప్తా, అల్లాడి పరమేశ్వర్, గుద్దేటి నరసింహులు, అర్చన, సరిత, బాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు. వాసవి వారోత్సవాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ ప్రశాంత్‌నగర్ సభ్యులు కృత్జితలు తెలిపారు.

## వరద బాధితులకు 'అపోలో' సాయం

**- ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి విరాళం**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణాలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ఎన్నో కుటుంబాలు వరదల బారినపడ్డాయి. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. వీరి సహాయార్థం అపోలో హాస్పిటల్స్ తమ వంతుగా కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించింది. ఈ చెక్కును తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాలు ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. వీరి సహాయార్థం తమ వంతుగా ఈ విరాళం ఇచ్చామన్నారు. ఈ సవాళ్ల సమయంలో తెలంగాణ ప్రజలకు అండగా ఉంటామన్నారు. పునర్నిర్మాణ ప్రయత్నాలకు సహకరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## మట్టి గణపతినే పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం

మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మట్టి గ ణపతుల పంపిణీ





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మట్టి గణపతులనే పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదామంటూ మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు కాలనీ వాసులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సామాజిక భవనం (సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాలు) ఆవరణలో శుక్రవారం మట్టి గణపతి ప్రతిమలను కాలనీ వాసులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ప్రతాప్‌రెడ్డి, కోడే సాంబశివరావు మాట్లాడుతూ తాము ప్రతియేటా వినాయక చవితి సందర్భంగా కాలనీలో ఇదే తరహాలో మట్టి వినాయక ప్రతిమలను కాలనీ వాసులకు అందజేస్తుంటామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) తదితర సామాగ్రితో తయారుచేసే ప్రతిమల పలన పర్యావరణం ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజలకు వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజల్లో ఆశాజనకమైన స్పందన వస్తోందని, మట్టి గణపతులనే పూజించేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సమితి నేతలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం - ఈకో ఫ్రెండ్లీ గణేష్‌ల పంపిణీ కార్యక్రమంలో - నన్నూరి నర్సిరెడ్డి, దుబాయ్ రాజ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించి చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని టీడీపి అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాజ పాల డైరీ అధినేత దుబాయ్ రాజలు పేర్కొన్నారు. సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయమని వారు పేర్కొన్నారు. గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సచివాలయనగర్ 8 వి రోడ్‌లో ఈకో ఫ్రెండ్లీ గణేష్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నన్నూరి నర్సిరెడ్డి, దుబాయ్ రాజాలు హాజరై సుమారు 5 వందల మందికి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. వెంకట్‌గాంధీ, దేవినేని చక్రి, ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ కృష్ణాదిశేషు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు మూర్తి, శ్రీ దేవి, శ్రీధర్‌లు పాల్గొని విగ్రహాలు పంపిణీ చేశారని విజయ్‌నేత తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న వారికి ఈ సందర్భంగా విజయ్‌నేత ధన్యవదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహేష్, పవన్, కార్పెంటర్ శ్రీను, హజరత్ నాయుడు, అనిల్ నేత, వాసు, జన సేన నాయకులు ఆనంద్, రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత వేడుకల కోసం మట్టి గణపతి ప్రతిమలనే పూజిద్దాం : కె.యం.ప్రతాప్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాలుష్య రహిత వేడుకల కోసం మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని, ప్రస్తుత తరాలతో పాటు భావి తరాల కోసం ఈ ప్రకృతి ఉద్యమాన్ని దిగ్విజయంగా చేపట్టాలని కె.యం.ప్రతాప్ పిలుపునిచ్చారు. శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శ్రీ వినాయక చవితి సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి మట్టి గణపతులను బస్తీ వాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ఉపాధ్యాయులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఫలక్ నూమా సర్కిల్ డి.ఎం. సి. గా సి. అరుణకుమారి చరణ్



చార్మినార్, మేజర్ న్యూస్: ఫలక్ నూమా సర్కిల్ డి.ఎం. సి. గా సి. అరుణకుమారి చరణ్ బాధ్యతలు చేపట్టారు. ఆ స్థానంలో డీఎంసీ గా పని చేసిన శ్రీనివాస్ రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో అరుణకుమారి బాధ్యతలు స్వీకరించారు. అరుణకుమారి గతంలో నల్గొండ జిల్లా. ఇబ్రహీంపట్నంలో లోలో ఏం సి గా పనిచేశారు. పదోన్నతి పొంది ఉప్పల్ సరూర్నగర్ లో ఉంది ఉప్పల్ డీఎంసీగా పనిచేసి ఫలక్నామా డీఎంసీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సి. అరుణకుమారి చరణ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ప్రతి సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని తాను అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న డాక్టర్ కె. వైదేహి

**అవార్డు ప్రదానం చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫెడరేషన్ కన్వీనర్ ఏ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపకులను సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ ప్రొఫెసర్ లింబాద్రి అవార్డులను ప్రధానం చేశారు. అబిడ్స్ లోని స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కే వైదేహి ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. తను ప్రొఫెసర్ గా విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తూ, వృత్తిపట్ల తనకు ఉన్న అంకిత భావానికి గుర్తుగా ఈ అవార్డును అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ జి పద్మశ్రీ, డాక్టర్ ప్రగతి ,డాక్టర్ కేదార్నాథ్ షాహు, డాక్టర్ బి శ్రీనివాస్ లు అవార్డులను అందుకున్నారు.

# త్వరలోనే డ్రైనేజీ సమస్యకు పరిష్కారం : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ మోడల్ మార్కెట్ ప్రధాన రహదారి నందు భూగర్భడ్రైనేజి ఓవర్ ఫ్లో సమస్యను శుక్రవారం కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జలమండలి సి.జి.ఎం నాగేందర్ కుమార్, డిజి.ఎం సన్యాసి రావు, మానేజర్ రమ్య భారతి, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంపాపేట మోడల్ మార్కెట్ ప్రధాన రహదారిలో డ్రైనేజీ విషయంలో తాను కార్పొరేటర్ గా ఎన్నికైన వెంటనే సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపిన నిధులు మంజూరు కాకపోవటంతో జలమండలి సి.జి.ఎం నాగేందర్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో శుక్రవారం ఉదయం ఉన్నత అధికారులు సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైపులైను వేశారని జనాభా పెరగడంతో తరచూ మాన్యువల్ ద్వారా పొంగిపొర్లుతుందని ఆ సమస్యను పరిష్కరించేందుకు రెండు అడుగుల పైప్ లైన్ ఎస్టిమేషన్ వేసి వెంటనే సాంక్షన్ చేయించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, యోగి రాజ్, ముత్యాల వీరారెడ్డి, పాశం శ్రీశైలం, భానుక రమేష్, రాంపురం శ్రీనివాస్, సుమిత్ సింగ్, శ్రీకాంత్, అంజి, దొబ్బ శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, బిహారీ సాయి ప్రసాద్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలు, పాఠశాలలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేసిన కార్పొరేటర్

### వినాయక చవితిని సంతోషంగా జరుపుకోవాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగను అందరూ కలిసి మెలిసి భక్తి శ్రద్ధల తో శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె, డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్, దీన్ దయాళ్ నగర్ కమ్యూనిటీ హాల్ లలోనూ, అదే విధంగా వాజపేయి నగర్ కాలనీలలో ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉచితంగా అంద చేసిన మట్టి గణపతి ప్రతిమలు (విగ్రహాలు) ను పంపిణీ చేసి, వారికి 'వినాయక చవితి' పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి భక్తితో పూజించాలని వరాలు ఇచ్చే దేవుడు వినాయకుడుఅన్నారు. పర్యావరణ పరిరక్షణ కు మట్టి గణపతి ప్రతిమలను వాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ సుబ్రమణ్యం, రవికుమార్, రాజేందర్, దీన్ దయాళ్ నగర్ ఉపేందర్, గోపీనాథ్, సంగీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా పిసిసి అధ్యక్షులుగా మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు సెల్ఫి నా సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసే అధిష్టానం మన్ననలు పొందారన్నారు. పార్టీ కోసం అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ ఎంతో కృషి చేశారని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మహేష్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేకూరుతుందని తెలిపారు..

# మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు సికింద్రాబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకుడు జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అభిషేక్, రవి సీనియర్ నాయకులు అమర్నాథ్ గౌడ్, శిల్పాచారి, పాపాలాల్, గుంటి కృష్ణ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

### సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయానగర్ కాలనీలోని కమాన్ టి జంక్షన్ వద్ద పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో విష్ణు, రాజ్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్‌కు నూతనంగా నియమితులైన వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ మారుతి మరియు ఏ.డి. వెటర్నరీ సద్గుణ దేవి వారు తమ పద్దవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీ.టీ.యూ.సి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు.

# జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, యువజన నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ వారి కుటుంబ సభ్యులకు ఓ ప్రకటన లో ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, యువజన నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మరణ వార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. యువకుడు, జాతీయ భావాలున్న నాయకుడు, సమాజ సేవకు అంకిత భావంతో పనిచేసిన జిట్టా బాలకృష్ణ రెడ్డి తనకు అత్యంత ఆప్తుడని, యువతకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించి, యువకులను సంఘటితపరిచేందుకు దోహదపడ్డారని, స్వామి వివేకానంద విగ్రహావిష్కరణతో బాటు యువజన సంఘాల అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించి తనను ఆహ్వానించేవాడని వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు.తెలంగాణ యువ శక్తి పార్టీని స్థాపించారని, 2009 లో స్వతంత్ర అభ్యర్థిగా భోనగిరి నియోజకవర్గంనుండి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారని, తెలంగాణ జాతరలు పెట్టి, తెలంగాణ వంటకాల రుచిని, తెలంగాణ పండుగల పవిత్రతను చూపెట్టి, తెలంగాణ నాటక రంగలను ఆకట్టుకునేలా, తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి అద్దం పట్టేలా అనేక కార్యక్రమాలు నిర్వహించి తనను ఆహ్వానించేవారని, ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలలో తనదంటూ ముద్ర వేశారని, ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపించే మంచి భవిష్యత్తు ఉన్న నాయకున్ని కోల్పోవడం నల్గొండ రాజకీయాలకు తీరని లోటు అని, తాను ప్రతి ఏటా నిర్వహించే అలై బలై తో బాటు ఏ పని అప్పగించినా చిత్తశుద్ధితో పూర్తిచేసేవాడని బాలకృష్ణ రెడ్డి సేవలను బండారు దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి అద్దం పట్టేలా భువనగిరి గడ్డపై యువతను ఐక్యపరిచి తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా ఎంచుకుని మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలియజేసారు.

# నూతన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన గంధం రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, పృథ్వి లు మహేష్ గౌడ్ కు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా కేపిహెచ్బి డివిజన్ 3వ ఫేస్ వార్డ్ ఆఫీసు జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టివినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు పాల్గొని ప్రజలందరికీ మట్టి ప్రతిమలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణేష్ ని పూజించాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్ తరాలకు మనం ఎంతో మేలు చేసిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..

**ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని సూచించారు. పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కు ప్రజలు నో చెప్పాలని కోరారు. మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భవిష్యత్ తరాల మన పిల్లలకు ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామని అన్నారు. మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు డివిజన్ ప్రజలకు తెలియజేశారు.

## పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

**- మండపాలకు తప్పకుండా అనుమతి తీసుకోవాలి - శాంతి భద్రతలకు విఘాతం**
**- కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు - అపోహలు అసత్య ప్రచారాలు నమ్మొద్దు.. కూకట్ పల్లి సిఐ ముత్తు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ముత్తు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఓ సమావేశంలో సిఐ ముత్తు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక పోలీసులాగా పని చేయాలని కోరారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. మండప నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ వినాయక ఉత్సవాలను ఆహ్లాదకరంగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన్న సమయంలో తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. మండపాల వద్ద పూర్తి భాధ్యత మండప నిర్వహకులదేనని తెలియజేశారు. అన్ని జాగ్రత్తలు పాటించి ఎవరి ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన భాధ్యత కూడ వారిదేనని తెలిపారు. ఇక తమవంతుగా ప్రతి మండపం వద్ద పర్యవేక్షణ ఉంటుందని, సీసీ కెమారాల ద్వారా పరిరక్షణ కూడా ఉంటుందన్నారు.

### హైటెక్ పైప్స్ కు ఇండియా స్టెబుల్ క్రెడిట్ రేటింగ్ ఇచ్చిన ఇండియా రేటింగ్స్ (ఫిట్చ్),




హైదరాబాద్, మేజర్ న్యూస్: హైటెక్ పైప్స్ లిమిటెడ్, భారతదేశంలోని అగ్రగామి ఉక్కు ట్యూబులు పైపుల తయారీదారులలో ఒకటిగా, దీని దీర్ఘకాలిక బ్యాంకు సౌకర్యాల కోసం 'ఐఎన్డిఏ క్రెడిట్ రేటింగ్, తక్షణకాలిక బ్యాంకు సౌకర్యాల కోసం ఏ1' క్రెడిట్ రేటింగ్ లభించడాన్ని గర్వంగా ప్రకటిస్తోంది.ఈ క్రెడిట్ రేటింగ్‌ను ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫిచ్ గ్రూప్) అందించింది.రేటింగ్ ఇవ్వడానికి కారణం : ఎఫ్ వై 24 లో పటిష్ట ఆదాయం పరిమాణం అభివృద్ధి హైటెక్ పైప్స్ యొక్క కాన్సిడేటెడ్ ఆదాయం ఎఫ్వై 24లో 13% వార్షిక వృద్ధితో రూ. 26,993 మిలియన్లకు చేరింది.నికర విక్రయ వాల్యూమ్ 21% పెరుగుదల తో 3,91,087 మెట్రిక్ టన్నులకు చేరింది.
వివిధ రంగాల్లో ఉత్పత్తుల విస్తరణ : ఉక్కు ట్యూబులు , పైపులు, గాల్వనైజ్డ్ షీట్లు, కోల్డ్ రోల్డ్ ప్రొడక్ట్స్,కలర్ కోటెడ్ షీట్లు వంటి విభాగాల్లో వ్యాపారం చేస్తూ,కంపెనీ 500కి పైగా డీలర్లు డిస్ట్రిబ్యూటర్లతో భారతదేశం అంతటా విస్తరించింది.క్రెడిట్ ప్రొఫైల్ మెరుగుదల : ఇండియా రేటింగ్స్ ఆధారంగా, హైటెక్ పైప్స్ యొక్క ఆర్థిక పరిస్థితి మధ్యకాలంలో మెరుగుపడే అవకాశం ఉంది. ఎఫ్వై 25లో ప్రారంభం కానున్న కొత్త సామర్థ్యాల తో కంపెనీకి పెద్ద స్థాయిలో వృద్ధి సాధించవచ్చని అంచనా వేస్తున్నారు. హైటెక్ పైప్స్ ఛైర్మన్ అజయ్ కుమార్ బన్సల్ మాట్లాడుతూ, "ఈ రేటింగ్ మా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, మాకు మరింత వృద్ధి చేయడానికి ప్రోత్సాహకరంగా ఉంది. సుస్థిర శక్తి పరిష్కారాల కోసం ఇటీవలే రూ. 105 కోట్లు విలువైన ఆర్డర్‌లు పొందాము," అన్నారు.హైటెక్ పైప్స్ సత్తా: సికింద్రాబాద్ (యూపీ), సనంద్ (గుజరాత్), హిందూపూర్ (ఏపీ), ఖోపోలి (మహారాష్ట్ర)లో ఆరు ఆధునిక తయారీ యూనిట్ల తో 7,50,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ కంపెనీ,ఎఫ్ వై 25కి ఒక మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని చేరుకోవడానికి సిద్ధంగా ఉంది.

## డివిజన్‌లో నెలకొన్న ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని గ్రీన్ కోర్టు అపార్మెంట్ వద్ద తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు పర్యటించడం జరిగిందన్నారు. గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ వద్ద నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని సూచించారు. మ్యాన్ హోల్ నుండి ప్రతి మ్యాన్ హోల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హోల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని అన్నారు. అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హోల్ వద్ద పూడిక తీత తీయాలని కోరారు. మ్యాన్ హోల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యత గా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని జలమండలి అధికారులకు సూచించారు. అదేవిధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్బంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, అపార్ట్మెంట్ వాసులు చంద్రం, గంగాధర్, వేణు వర్ధన్ రెడ్డి, తిరుమలేష్, ఫణి ప్రసాద్, దయాకర్, సూర్య నారాయణ, సంతోష్, నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది గురువులే...

**- ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది - కూకట్ పల్లి మండల విద్యాధికారి హరీష్ చంద్ర**
**- కూకట్ పల్లి మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని కూకట్ పల్లి మండల విద్యాధికారి హరీష్ చంద్ర అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. కేవలం పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా సమాజాభివృద్ధిలో కూడా పాలుపంచుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కూకట్ పల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బి.రాజి రెడ్డి, టి.రవి కుమారి, జగదీశ్వర్, ఏ. సుజాత, ఫర్జానా బేగం, ఎండి సాబేర్ అలీ, పవిత్ర, ఏ. నీరజ, డి.జ్యోతి, పి. కవిత ఎంపికైనారు. సన్మాన కార్యక్రమంలో ఏఎంఓ రవీందర్ రాజు, ఎం ఎన్ ఓ కిషన్, పి ఆర్ టి యూ టి ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విఠల్, యు టి ఎఫ్ మండల అధ్యక్షులు అధ్యక్షుడు మస్తాన్ వలి, ఎస్ టి యు అధ్యక్షుడు రవీందర్, సన్మాన గ్రహీతలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంస్కృతిలో స్వయం పరిపాలన దినోత్సవం

**పిల్లలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంచాలి : ప్రిన్సిపాల్ గడ్డమీది బాలరాజు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాబుద్ధులు నేర్పించారు. స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయ వృత్తిలోని విలువలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గొప్పదని అన్నారు. నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశించడం సంతోషకరమన్నారు. కానీ సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లేందుకు నేటి యువతను సందర్భం చేయకపోవడం విచారకరమన్నారు. ఐఐటీలు, సాఫ్ట్వేర్లు, ఇంజనీరింగ్, మెడికల్ ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్టుగానే ఉపాధ్యాయ రంగానికి గూడ ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలోనే బీజం పడాలన్న సదుద్దేశంతోనే ప్రతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా పిల్లల్లో చిన్నతనం నుంచే ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షణ కలిగించేలా చేసిన వారమవుతాం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవంగా సత్కరించుకున్నారు.

## ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలా..

**టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాచర్ల భద్రయ్య**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులకపై నిర్బంధాలు విధించటం సరికాదని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాచర్ల భద్రయ్య అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంఛార్జి కొణతం దిలీప్‌ను ప్రభుత్వం ప్రాథమిక హక్కుకు విరుద్ధంగా నిర్బంధించటం దారుణమని, భేషరతుగా ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ హయాంలో నిర్భంధ పాలన కొనసాగుతున్నదని, తప్పులను ఎత్తి చూపుతున్న వారిని టార్గెట్‌గా పని చేస్తున్నారని భద్రయ్య పేర్కొన్నారు. ఎన్ని నిర్భందాలు విధించినా కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్ఎస్ ఎత్తి చూపుతుందన్నారు.

### మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలి

**మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పర్యావరణ హితమే లక్ష్యంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వినాయక చవితి సంద ర్భంగా డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద మట్టి గణపతి విగ్రహాలను కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, నాగేష్ గౌడ్, ఆదర్శ్, నవీన్, పాల్గొన్నారు.



